



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక


www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229








ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 27 ఎడిటర్ : పాలగోని రాజేష్ మంగళవారం 25 -03-2025 పేజీలు : 8 వెల : 4-00


## కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

మూల్యాంకనంలో నాణ్యత లేదని పిటిషన్

పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు

2లో

నా సస్పెండ్‌పై ఎందుకు బులెటెన్

## విడుదల చేయలేదు

- జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ లోపలకు వెళ్లకుండా అడ్డుకున్న మార్షల్
- కాంగ్రెస్ పాలనకు పరాకాష్ట
- ప్రజాధనం వృథా చేస్తున్న మంత్రులు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి




2లో



# ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

### సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు

### సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,సాయి సూర్య

ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు.

# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

- నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు
- త్వరలోనే భూముల విలువ పెంపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,సాయి సూర్య

ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను

మిగతా 2లో

ఆర్ఎస్ఎస్ నీడలో

# దేశీయ విద్య

### జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్




న్యూఢిల్లీ,సాయి సూర్య

భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం

మిగతా 2లో

# అనర్హత పిటిషన్‌పై నేడు సుప్రీం విచారణ

- అప్పటిదాకా న్యాయస్థానాల జోక్యం కుదరదు
- ఇందుకు అనుగుణంగా అనేక తీర్పులున్నాయి
- అనర్హత కేసులో చట్టాన్ని పాటిస్తున్న స్పీకర్
- పిటిషనర్లే దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారు
- స్పీకర్‌ను ఆశ్రయించిన వెంటనే కోర్టుకెక్కారు
- వారి స్పెషల్ లీవ్ పిటిషన్లను కొట్టేయండి
- అసెంబ్లీ కార్యదర్శి కౌంటర్ దాఖలు



న్యూఢిల్లీ, సాయి సూర్య

పది మంది ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపునకు సంబంధించి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోలేదన్న వాదన సరైంది కాదని, అనర్హత పిటిషన్లపై చట్టంలో పేర్కొన్న పద్ధతిని ఆయన అనుసరిస్తున్నారని శాసనసభ కార్యదర్శి సుప్రీంకోర్టుకు నివేదించారు. ఈ మేరకు సోమవారం సర్వోన్నత న్యాయస్థానంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ విషయంలో దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్‌లలో పస లేదని, వాటిని తిరస్కరించాలని అభ్యర్థించారు. స్పీకర్ ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేశారనడానికి ఎలాంటి కారణాలు లేవని చెప్పారు. స్పీకర్‌కు పిటిషన్లు పెట్టుకున్న 20 రోజులకే బీఆర్ఎస్ నేతలు కోర్టును ఆశ్రయించారని ప్రస్తావించారు.



# పల్లెల్లో పడకేసిన పాలన

సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు

పల్లెల దుస్థితిపై కేసీఆర్ మండిపాటు

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం 25 మార్చి 2025

## నా సస్పెండ్‌పై ఎందుకు బులెటెన్ విడుదల చేయలేదు

హైదరాబాద్, మార్చి24 తన సస్పెండ్‌పై ఎలాంటి బులెటిన్ విడుదల ఎందుకు విడుదల చేయలేదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ దుర్మార్గపు పాలనకు ఇది ఒక నిదర్శనమని ఆయన ఆరోపించారు. సోమవారం ఆయన శాసనసభ సమావేశాలను ఇష్టారీతిన నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 27 వరకు బడ్జెట్ అసెంబ్లీకి వచ్చారు.. అయితే సభ లోపలికి వెళ్లకుండా చీఫ్ మార్షల్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదు. సస్పెండ్ చేశారో లేదో కనీసం ఆధారాలు లేవు. బులెటిన్ ఇస్తే నేను రానని తెలిపారు. లేదంటే సభాపతిని కలుస్తానని పేర్కొన్నారు. నేను కోర్టుకు వెళ్తానన్న భయంతో బులెటిన్ ఇవ్వట్లేదని ఆరోపించారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

నియమిస్తామని.. అలాగే లైసెన్స్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు.

కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ. 1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబందించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు.

## పల్లెల్లో పడకేసిన పాలన


హైదరాబాద్, మార్చి24: కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు



ఈ సమిక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య



నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్ఎస్ఎస్‌కు అప్పగించడచం బిజెపి-ఆర్ఎస్ఎస్ మోడలన లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.

# అనర్హత పిటిషన్‌పై నేడు సుప్రీం విచారణ

(మొదటి పేజీ (తరువాయి)



స్పీకర్‌పై వారు చేసిన ఆరోపణలు అసంబద్ధమైనవని వ్యాఖ్యానించారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలులోని క్లాజు 6 కింద స్పీకర్‌కు ఫిరాయింపులపై నిర్ణయం తీసుకునేందుకు పూర్తి అధికారాలున్నాయని పేర్కొన్నారు. పిటిషనర్లు తమ ఇష్టానుసారం చట్టాన్ని అన్వయించే ప్రయత్నాలు చేయడాన్ని గమనించాలని అసెంబ్లీ కార్యదర్శి కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశమై 15 నెలలు కూడా పూర్తి కాలేదని, అసెంబ్లీ పదవీకాలం ముగిసేలోపు అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోబోరన్న ఆరోపణల్లో పసలేదని స్పష్టం చేశారు.

ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ గవాయి, జస్టిస్ జార్జి మైసలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవల స్పందించి, ఎప్పట్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకుంటారో చెప్పాలంటూ నోటీసులు పంపింది. ఈ కేసు మంగళవారం సుప్రీంకోర్టులో విచారణకు రానుంది.

### విశేషాధికారాలున్నాయి

స్పీకర్‌కు విశేషాధికారాలు ఉన్నాయంటూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను అసెంబ్లీ కార్యదర్శి ఉటంకించారు.

మణిపూర్ ఎమ్మెల్యే ఫిరాయింపు కేసులో 1992లో సుప్రీంకోర్టు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పులో స్పీకర్‌కే నిర్ణయం తీసుకునే విశేషా?ధికారాలున్నాయని పేర్కొన్నారని గుర్తు చేశారు. స్పీకర్ నిర్ణయం తీసుకునేలోపు ఏ న్యాయపరమైన పరిష్కారానికి తావు లేదని సుప్రీంకోర్టు ఇప్పటికే తీర్పునిచ్చిందని ప్రస్తావిం చారు. స్పీకర్ అనర్హతలపై నిర్ణయం తీసుకున్న తర్వాతే న్యాయ పరిష్కారానికి అవకాశం ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. గోవా అసెంబ్లీ స్పీకర్ అనుసరించిన పరిష్కార ప్రక్రియను సవాలు చేస్తూ దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను ఇదే సుప్రీంకోర్టు కొట్టేసిందని గుర్తు చేశారు. అసాధారణ పరిస్థితుల్లో తప్ప ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయమని సుభాష్ దేశాయ్ కేసులో ఇచ్చిన తీర్పును కూడా ప్రస్తావించారు.

స్పీకర్ నిర్ణయం ఆలస్యం కావడంపై ఏం చేయాలన్న దానిపై రాజ్యాంగ బెంచ్‌కు నివేదించాలని కాలె యాదయ్య ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని కూడా ఉటంకించారు.

## కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

హైదరాబాద్,మార్చి 24 గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీ-జీపీఎస్సీ విడుదల చేసింది.

## హైడ్రా పేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు

హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక




హైదరాబాద్,మార్చి24: హైడ్రా పేరుతో లావాదేవీలు, సెటిల్‌మెంట్లు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. ఇలాంటి దందాలను చూస్తూ ఊరుకునేది లేదని సోమవారం ఆయన స్పష్టం చేశారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హై డ్రా పేరుతో సెటిల్ మెంట్లు- చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

## రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి లేకుండా ఏర్పాట్లు

అమరావతి,మార్చి 24 వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ముఖ్య మంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశిం చారు. మరోవైపు, వేసవిలో తరచూ అడవుల్లో మంటలు వ్యాపించిన సందర్భాలు ఉన్న నేపథ్యంలో.. అడవుల్లో అగ్నిప్రమాదాలుపై అప్రమత్తంగా ఉండాలన్నారు.. డ్రోన్లతో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

రాష్ట్రంలో ఎండ తీవ్రతపై ఎప్పటికప్పుడు ప్రజలను అలర్ట్ చేయాలని అధికారులకు సూచించారు. రోజువా రీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ మేరకు వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్యారోగ్య శాఖల అధికారులతో సీఎం సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదని స్పష్టం చేశారు.. ముందస్తు జాగ్రత్తలతో తీసుకోవడం ద్వారా వడదెబ్బ మరణాలు తగ్గించాలన్నారు. తీవ్ర వడగాలులు వీచే అవకాశమున్న ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశిం చారు. అడవుల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు డ్రోన్లతో పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం సూచించారు. పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం జరగాలని ఆదేశించారు.. ఇక, ఎండల తీవ్రత దృష్ట్యా.. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని స్పష్టం చేశారు.. ఎండ వేడిమికి విద్యార్థుల్లో డీహైడ్రేషన్ ముప్పును నివారించేందుకు వీలుగా స్కూళ్లలో వాటర్ బెల్ మోగించాలని తెలిపారు.

## శ్రవణ్ రావుకు సుప్రీంలో ఊరట

అరెస్ట్ చేయొద్దంటూ ఉత్తర్వులు విచారణకు హాజరు కావాలని ఆదేశం



న్యూఢిల్లీ,మార్చి 24 ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావుకు ఊరట లభించింది. విదేశాల నుంచి భారత్ వచ్చేందుకు ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీం కోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం నుంచి ఊరట లభించడంతో ఈవారం చివర్లో శ్రవణ్ రావు హైదరాబాద్ రానున్నారు. అయితే పోలీసుల విచారణకు హాజరుకావాలని, విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. శ్రవణ్ రావు 48 గంటల్లో శ్రవణ్ రావు ఇండియాకు వస్తారని సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు కోర్టుకు తెలిపారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు రాగా, శ్రవణ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ క్రమంలో శ్రవణ్‌కు సుప్రీం స్వల్ప ఊరట కల్పిస్తూ.. శ్రవణ్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు ఇచ్చింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌కు సుప్రీం ఆదేశించారు. కచ్చితంగా విచారణకు హాజరుకావాల్సిందే అని స్పష్టం చేసింది. విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్‌కు వచ్చేందుకు శ్రవణ్‌ను అరెస్ట్ చేయకుండా సుప్రీం మధ్యంతర రక్షణ కల్పించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యూరోకాట్‌లో హైకోర్టు న్యాయమూర్తుల అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్ రావు నిందితుడిగా ఉన్నారు. తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. అందుకు ధర్మాసనం నిరాకరించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టును శ్రవణ్ రావు ఆశ్రయించారు. దీంతో జస్టిస్ బి.వి నాగరత్నతో కూడిన ధర్మాసనం ముందు పిటిషన్ విచారణకు వచ్చింది. శ్రవణ్‌ను అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించాలని న్యాయస్థానాన్ని కోరారు.

సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం 25 మార్చి 2025

# భూసేకరణ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయించండి

- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత
- మా భూములు వ్యవసాయ భూములు
- రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



యాచారం సూర్య న్యూస్ (మార్చి 24):. మండల పరిధిలో మొండి గౌరెల్లి గ్రామంలో భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి కి మొండి గౌరెల్లి గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మొండి గౌరెల్లి గ్రామంలో వ్యవసాయ భూములు అని గ్రామస్తులతో మాట్లాడారు. స్వయంగా ఆ గ్రామాన్ని తనిఖీ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని భరోసా ఇచ్చారని ఆ గ్రామస్తులు తెలిపారు. మా భూములు వ్యవసాయ సేద్యానికి అనుకూలంగా ఉంటాయని అన్నారు. రైతులు ఆ భూములతోనే జీవనోపాధి సాగుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ఆ గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా భూ సేకరణ రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ తో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేకల యాదగిరి రెడ్డి, మర్రిపల్లి అంజయ్య యాదవ్, బండి మీది కృష్ణ, తాండ్ర రవీందర్, నక్క శ్రీనివాస్ యాదవ్, గుర్రం భాస్కర్ రెడ్డి, మాదం జంగయ్య, నక్క బాలరాజ్, ఎలిమినేటి ప్రతాపరెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, మంగలి సత్తయ్య, కట్టల కృష్ణ, కుంటి రాజు యాదవ్, బోరిగ యాదయ్య, బోరిగ మల్లయ్య, బోరిగ నరసింహ, ఎట్టి ప్రవలాద, తాండ్ర అంబేద్కర్, తీగల దశరథ, మంచాల శ్రీనివాస్, బాల్ రెడ్డి, కట్టెల యాదయ్య, కుమ్మరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

**దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్.**



చింతపల్లి, సూర్యటుడే న్యూస్ ప్రతినిధి మార్చి 24 ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ మాజీ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని ఆయన అన్నారు.సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేసారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం,పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కారు కృషి చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,కుర్మేడు గ్రామ మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,కుర్మేడు పి.ఏ.సి.యస్ డైరెక్టర్ అండేకార్ అశోక్,చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ నాయకులు ఉజ్జిని విద్య సాగర్ రావు,దండేటికార్ ప్రసాద్,యాసాని రాజవర్ధన్ రెడ్డి,నాదిరి శ్రీశైలం,బాదేపల్లి పులిరాజు గౌడ్,ఆకుతోట నర్సింహా,సిమర్ల శ్రీను యాదవ్,ఆరెకంటి మురళి,పందుల సత్తయ్య,కుంభం రామకృష్ణ,రవి,బొడ్డు శివ,సమీర్, సందీప్,ఇంద్రకంటి మహేష్,కుర్మేటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు శ్రీ లక్ష్మి గట్టు మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలి

**లినల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.**



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 24ప్రతి ఒక్కరు శ్రీ లక్ష్మి గట్టు మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.చింతపల్లి శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ బ్రహ్మోత్సవాల సందర్భంగా రవీంద్ర కుమార్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జయిని విద్య సాగర్ రావు,
బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్,బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్, వాంకుడావత్ బాల్ సింగ్,యం.డి ఖాలేద్,సిమర్ల శ్రీను యాదవ్,ఆరెకంటి మురళి, వింజమూరి అరుణ్ కుమార్, వింజమూరి లక్ష్మయ్య,పూజారి గండికోట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల29 న కవి సమ్మేళనం విజయవంతం చేద్దాం.



. షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి, (మార్చి 24): తెలుగు వారి నూతన సంవత్సర దినంగా పరిగణించబడే తెలుగు పండుగలలో ఉగాది మొదటిది. ఉగాది పంచాంగ శ్రవణానికి, సాంస్కృతిక కార్యక్రమాలకు, కవులు ఒకచోట చేరి కవిసమ్మేళనాలలో పద్యాలు చదివేందుకు ఒక సందర్భం. అని,షాద్ నగర్ గ్రేడ్ 1 గ్రంధాలయం -చైర్మన్ కొప్పుల మధుసూదన్ రెడ్డి అన్నారు.
విశ్వ వాసు నామ ఉగాది పండుగ పురస్కరించుకొని షాద్ నగర్ గ్రేడ్ 1 గ్రంధాలయ కమిటీ ఆధ్వర్యంలో 29- మార్చి -2025 రోజు ఉదయం11 గంటల నుండి కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని సోమవారం గ్రంధాలయ భవన కార్యాలయంలో గ్రంధాలయ శాఖ కమిటీ సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ మరియు గ్రంథాలయ జిల్లా చైర్మన్ తదితర ముఖ్య నాయకులు కవి సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29 తేదీ రోజు కవి సమ్మేళనం మరియు ఉగాది పచ్చడి, కార్యక్రమం మరియు ముఖ్య అతిథులకు సత్కారాలు, మరియు కవి సమ్మేళనంలో నగదు బహుమతులు, ప్రశంస పత్రాలు, అందజేస్తామని చైర్మన్ కొప్పుల మధుసూదన్ రెడ్డి సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నక్క బాలరాజు యాదవ్, సి విరేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ క్యాసెట్టి శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ జూపల్లి చంద్రశేఖర్ సింగపాకా అనిల్ కుమార్, ఆర్గనైజర్ మరియు మీడియా సెక్రెటరీ అల్వాల దర్శన్ గౌడ్, ట్రెజరర్ నీళ్ల రవీందర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర అప్ప , డైరెక్టర్లు... రేఖల శ్రీకాంత్, అక్రమ్, ఫయాజ్, కాట్న రాజేష్ ,తూం కృష్ణారెడ్డి, చీపిరి శివరాంలు యాదవ్, ఆలోన్ పల్లి రాజు గౌడ్ ,కే రవి నాయక్, జుట్టు అనిల్ కుమార్, ఏ. అనిల్ కుమార్ యాదవ్, సమావేశంలో పాల్గొని ఉగాది కవి సమ్మేళనం విజయవంతం చేద్దామని ఏకగ్రీవంగా తీర్మానించారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**నిర్దవెల్లి గ్రామంలో ఘనంగా ఇఫ్తార్ విందు**



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 24) :
కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో సోమవారం మండల ముస్లిం ఫ్రంట్ అధ్యక్షులు ఎండి.మక్బూల్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జబ్బార్ ఖాన్ , హఫీజ్ ఖాన్, జాహెద్ , ఖాలిక్ మొలిసాబ్, నసీర్ , అర్మాన్ , పాషా, జబ్బార్ , అజీజ్ , అమెర్ , ఖాజా, సాబేర్ ,వాజీద్ , అజహర్ , జాకీర్ , షాబొదిన్ మజహర్ , తదితరులు పాల్గొన్నారు..

# రైతు రుణమాఫీ విషయంలో రెండు నాలికల ధోరణి దురదృష్టకరం : కాసాల



చండూరు మార్చి 24 (సూర్య టుడే):తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రెండు లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి మాట తప్పారని రుణమాఫీ విషయమై రాష్ట్ర ప్రభుత్వం రెండు నాలికల ధోరణి దురదృష్టకరమని భారతీయ జనతా కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతు రుణమాఫీ విషయమై కాంగ్రెస్ ప్రభుత్వం తీరు చూస్తుంటే దగుల్ బాజీ ప్రభుత్వం అని నిరూపితం అయిందని విమర్శించారు. రెండు లక్షల కు పైబడి బ్యాంకుల్లో అప్పు ఉన్న రైతులు, పై డబ్బులు చెల్లిస్తే వారి యొక్క ఖాతాలో రెండు లక్షలు జమ చేస్తామని గతంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడంతో చాలామంది రైతులు రెండు లక్షలకు పై బడి ఉన్న డబ్బులు బ్యాంకుల్లో చెల్లించారని ఇటీవల మంత్రి తుమ్మల మాట మార్చడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.

# పేదరికం జయించిన పేద విద్యార్థి





చందూరు మార్చి 24 (సూర్య టుడే):
గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన వరికుప్పల ఇద్దయ్య కుమారుడు రాజు తన కృషి పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపికయ్యారు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 478 మార్కులు సాధించి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ - 2 అధికారిగా స్థానం సంపాదించారు. గట్టుప్పల్ సిద్ధార్థ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్క సుధీర్ బాబు మాట్లాడుతూ రాజు స్కూల్లో చురుకుగా ఉన్నాడని గమనించి, రాజుకు ఉద్యోగం వచ్చేదాకా ఒక మార్గదర్శిగా ఉన్నానని తెలిపారు. రాజు కృషి, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించి గట్టుప్పల్ మండలానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాజు మాట్లాడుతూ నాకు సహకరించిన నా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, ఇంటర్ డిగ్రీ లెక్చరర్ లకు, గట్టుప్పల్ మండల ప్రజలకు, స్నేహితులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



చండూర్ మార్చి 24 (సూర్య టుడే):
మునుగోడు మండలంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వచ్చిన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మండలంలో 86 మంది లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ పేద ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ,మార్చి నెల 30 వ తారీకు నుండి రాష్ట్రం లో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు రాబోతున్న పేదలందరికీ ప్రతి రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్న రెడ్డి, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, యాదవ్
, మాజీ సర్పంచులు జాల వెంకన్న యాదవ్, మిరియాల వెంకన్న మాధగోని రాజేష్ గౌడ్, పాల్వాయి జితేందర్ రెడ్డి , తాటికొండ సైదులు, గోపగోని పాపయ్య, నడింపల్లి యాదగిరి, ఆరేళ్ల సైదులు, సాగర్ల లింగస్వామి, పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్య, నకరికంటి యాదయ్య, జక్కల శీను, దోటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి వారి జాతర కానుకలు

**జాతర 2025 సందర్భంగా వచ్చిన ఆదాయం**



చండూరు మార్చి 24 (సూర్య టుడే):నల్గొండ జిల్లా చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామం లో శ్రీశ్రీశ్రీ రామలి గేశ్వర స్వామి దేవాలయం జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వేలంపాట లో పాల్గొని వారి అదృష్టాన్ని పరీక్షించుకొని వేలంపాట పాడారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి నాగిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ వేలంపాటలో పాడినవి కొబ్బరికాయ పాట, కొబ్బరి ముక్కలు, లడ్డు పులిహోర, ఫోటో కెమెరా, కళ్యాణం కట్నాలు, రథోత్సవం కట్నాలు, తైబజార్, కోడెల వేలం అభిషేకం టికెట్స్, అర్చన టికెట్స్, హుండీ, పాత హుండీ ఆదాయం మొత్తం పద్దెనిమిది లక్షల తొంబై ఆరు వేల నాలుగు వందల యాభై ఎనిమిది రూపాయలు. ఈ సందర్భంగా దేవాలయ కార్య నిర్వహణ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కృషికి నా వంతుగా దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గన్ రెడ్డి రమ్య రామలింగారెడ్డి, డైరెక్టర్ బోయపల్లి రాములు, అర్చకులు కారువంగా నర్సింహ శర్మ, తిరుపతయ్య శర్మ, శంకర్ శర్మ, గిరి ప్రసాద్ శర్మ, హరి ప్రసాద్ శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు, పాల్గొనడం జరిగింది.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం 25 మార్చి 2025

# కార్మిక పోరాటాలపై నిర్బంధాన్ని ఆపాలి

### ప్రజాపాలనంటే ఉద్యమాలపై నిర్బంధమేనా

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి:

### సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ గౌడ్





చండూరు మార్చి 24 (సూర్య టుడే): తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటాల పై నిబ్బందాన్ని ఆపాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా తమకు ఇచ్చిన హామీల అమలు కోసం శాంతియుతంగా చలో హైదరాబాద్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘాల పైన సిఐటియు నాయకత్వం పైన నిర్బంధాన్ని ప్రయోగించడం ఏ ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యమో రేవంత్ రెడ్డి సర్కార్ చెప్పాలని ఆయనప్రశ్నించారు. ఎన్నికల ముందర తమ ఓట్ల కోసం కాంగ్రెస్ అధికారంలోకొస్తే కనీస వేతనాలు ఇస్తామని పర్మినెంట్ చేస్తామని సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఈ 15 నెలల కాలంలో ఏ ఒక్కటీ అమలు చేయకుండా టీఆర్ఎస్ కంటే ఎక్కువగా నిర్బంధాన్ని ప్రయోగించి ఉద్యమాలను ఆపాలనుకుంటే రాష్ట్ర కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఆశా వర్కర్స్, అసంఘటితరంగా కార్మికులను చలో హైదరాబాద్ సందర్భంగా మహిళలని చూడకుండా అరెస్టులు చేసి స్టేషన్ కు తరలించడం, హైదరాబాద్ కు వెళ్లిన వారి పట్ల కర్కశంగా వ్యవహరించడం నిరంకుశ పాలనకు నిదర్శనం అని అన్నారు. కె.సి.ఆర్ ఇందిరాపార్కును మూసివేస్తే రేవంత్ రెడ్డి ఇందిరాపార్క్ రానివ్వ కుండా కార్మికుల గొంతు నొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమైన ఉద్యమాల పట్ల ప్రభుత్వం వివరిస్తున్న నిర్బంధ పద్ధతులను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పిలుపు నిచ్చారు.

అరెస్ట్ అయిన వారిలో సిఐటియు సీనియర్ నాయకులు మోగుధాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, బల్లెం వెంకన్న, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కట్ట పద్మ, జయమ్మ, లలిత, జ్యోతి, భవాని ఉన్నారు.

# ఏప్రిల్ 6 నుండి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

### బుక్‌లెట్‌ను విడుదల చేసిన టిటిడి ఛైర్మన్

తిరుమల,మార్చి24: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయని తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీన అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 9న హనుమంత వాహనం, ఏప్రిల్ 10న గరుడవాహనం, ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు- తెలిపారు. ఇందుకోసం టీ-టీ-డీ విస్తృత ఏర్పాట్లు- చేస్తున్నట్లు- చెప్పారు. అదేవిధంగా ఏప్రిల్ 12న రథోత్సవం, ఏప్రిల్ 14న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవో వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

పోటు కార్మికులకు జీఎస్టీ భారం లేకుండా జీతం రూ.43 వేలు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. సైన్స్ సిటీకి కేటాయించిన 20 ఏకరాల స్థలాలను రద్దు చేశామన్నారు. ఉద్యోగులకు మూడు నెలలకు ఒక్కసారి సుపథం ద్వారా దర్శనం కల్పిస్తామని ప్రకటించారు. లైసెన్స్ లేని హ్యాకర్ల నిర్మూలనకు రెవెన్యూ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉద్యోగుల నేమ్ బ్యాడ్జ్‌లు ఏర్పాటుపై అధ్యయనం చేశామని తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు గతంలో మాదిరిగానే ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించామని చెప్పారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలో బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణలోని కొడంగల్, సికింద్రాబాద్, కరీంనగర్‌లలో నూతనంగా ఆలయాలు నిర్మిస్తున్నామని ప్రకటించారు. 180 మంది కాంట్రాక్టు లెక్చరర్‌లకు జీత భత్యాల పెంపుపై కమిటీ వేశామని చెప్పారు. వికలాంగులు, వృద్ధులకు ఆఫ్‌లైన్‌లో టికెట్స్ జారీపై కమిటీ వేశామని అన్నారు. పాత ఆగమ సలహా మండలిని రద్దు చేశామని.. త్వరలోనే నూతన కమిటీని నియమిస్తామని స్పష్టం చేశారు. శ్రీనివాసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేశామని అన్నారు. గూగుల్ సంస్థ ద్వారా తిరుమల కార్యకలాపాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తున్నట్లు బీఆర్ నాయుడు పేర్కొన్నారు.సమావేశంలో ఇవో, జెఇవో తదితరులతో పాటు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌పై అసత్య ఆరోపణలు

### బండి సంజయ్‌పై పోలీసులకు బిఆర్ఎస్ ఫిర్యాదు



హైదరాబాద్,మార్చి24: బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణమాజీ సీఎం కేసీఆర్ దొంగ నోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ మండిపడింది. ఈ మూరకు బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్‌తో పాటు పలువురు నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కిషోర్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్‌ను ఉద్దేశించి బీదర్‌లో దొంగ నోట్లు ప్రింటింగ్ చేసే మిషన్ ఉందంటూ చేసిన ఆరోపణలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. తాను కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బండి సంజయ్ తీరు సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు డా. కుర్వ విజయ్ కుమార్, అశ్విన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిలో తేలియాడి నీతి వాక్యాలా

పల్నాడు,మార్చి24: అవినీతి మంత్రిగా ముద్ర వేయించుకున్న మాజీమంత్రివిడుదల రజనీ, ఈ రోజు నీతులు చెబితే ప్రజలు నమ్ముతారా అని తెలుగుదేశం చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. తప్పు చేయనప్పుడు ఉలికిపాటు ఎందుకని ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.

కేసులు పెట్టిన వారిని తిరిగి డబ్బులిస్తామని ఎందుకు బతిమాలుకుంటున్నారని ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. చేసిన తప్పులు కడుక్కోవడానికి జీవితం సరిపోదు, సొంతపార్టీ వారే ఇంకా క్యూలో ఉన్నారని తెలిపారు. ఆమె నీతి వాక్యాలను నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని విడదల రజనీకి ప్రత్తిపాటి పుల్లారావు కౌంటర్ ఇచ్చారు. సోమవారం ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. అధికార గర్వంతో చేయాల్సిన అరాచకాలు, దుర్మార్గాలు చేసి, ఇప్పుడు సానుభూతి పొందే ప్రయత్నాలు చేస్తే ఎలా అని నిలదీశారు. నిజాయితీ పరుడైన ఎంపీపై మైకుల ముందు ప్రేలాపనలు పేలితే సరిపోతుందా అని ప్రశ్నించారు. అవినీతి చేయకుంటే రాయబారాలు ఎందుకు చేస్తున్నారని అన్నారు. తనవద్దకు మనుషులను పంపారని ఎంపీ చెప్పలేదా అని ప్రశ్నించారు. వారు చేసిన దోపిడీని సహించలేక సొంతపార్టీ నేతలు ఏపీ హైకోర్టును ఆశ్రయించింది నిజం కాదా అని నిలదీశారు. చిలకలూరిపేటకు అసభ్యపోస్టులు, విషప్రచార సంస్కృతి తీసుకొచ్చిన ఘనత వైసీపీదేనని విమర్శించారు. పిల్లికోటి వ్యవహారంలో చట్టబద్ధమైన చర్యలుం ఉంటాయని చంద్రబాబు ఎప్పుడో చెప్పారని అన్నారు.

# అవయవ దానం ద్వారా ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు శ్రీ ఆసిలేష్

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 24నందిగామకు చెందిన టి శివ శంకర్ , ప్రమీల రాణిల పుత్రుడైన శ్రీ ఆసిలేష్ గురు నానక్ ఇనిస్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ సిఎస్సి చివరి సంవత్సరం చదువుతూ, ఎల్ బి నగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో ఉంటున్నాడు. శనివారం రోజు అతనికి ఆరోగ్యం సరిగా లేకపోవడం గమనించిన తోటి హాస్టల్ విద్యార్థులు దగ్గరలోని హాస్పిటల్ కి తీసుకుని వెళ్లగా వారు పరీక్షించి పెద్ద ఆసుపత్రికి తీసుకుని వెళ్ళమనగా వారు కిమ్స్ హాస్పిటల్ కి తల్లి తండ్రుల సలహా మేరకు తీసుకుని వెళ్లి అడ్మిట్ చేసి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో వైద్యం ప్రారంభించారు. కానీ వైద్యుల శ్రమ అంత వృధా అయ్యి అదే రోజు రాత్రి బ్రెయిన్ డెడ్ గ నిర్ధారించి చెప్పగా చిన్న వయసులో తమ కుమారుడు మృత్యువాత పడటం కుటుంబ సభ్యులు, స్నేహితులను శోకసంద్రంలో ముంచేసింది. అయితే, బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించబడిన అనంతరం శ్రీ ఆసిలేష్ తల్లి తండ్రులు తీసుకున్న అవయవదానం నిర్ణయం అనేక మందికి కొత్త జీవితాన్ని అందించే ఆశా కిరణం లాగా అనిపించింది. వైద్యుల ద్వారా అవయవ దాన ప్రక్రియను తెలుసుకుని దానికి వారు అంగీకారం తెలుపగా జీవన్ దాన్ ట్రస్ట్ వారికి అధికారిక లాంఛనాలతో తమ పుత్రుడి అవయవాలను దానం చేయాలనీ వారు నిర్ణయం తీసుకున్నారు. శ్రీ ఆసిలేష్ దానం చేసిన హృదయం, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, కార్నియాలు అనేకమందికి నూతన జీవితాన్ని అందిస్తాయని ఆయన చేసిన ఈ త్యాగం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి కొత్త ఆశను ప్రసాదిస్తాయని ట్రస్ట్ సభ్యులు మరియు వైద్యులు వివరించారు.శ్రీ అశ్లేష్ కుటుంబ సభ్యులు తీసుకున్న గొప్ప నిర్ణయం ప్రేమ, పరోపకారశీలతకు నిదర్శనం. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన ఇచ్చిన అవయవాలతో జీవితం పొందిన వారిలో శాశ్వతంగా బ్రతికే ఉంటారు.ప్రతి అవయవదాత వెనుక కుటుంబ సభ్యుల త్యాగం ఉంటుంది. శ్రీ అశ్లేష్ కుటుంబ సభ్యులు ఆయన చివరి కోరికను గౌరవిస్తూ తీసుకున్న నిర్ణయం అపారమైన గౌరవానికి పాత్రమైంది. వ్యక్తిగత విషాదాన్ని పక్కన పెట్టి, ఇతరుల ప్రాణాలను రక్షించేందుకు వారు చేసిన సేవ ప్రశంసనీయమైనది. వారి త్యాగం కేవలం అశ్లేష్‌కే పరిమితం కాకుండా, సమాజాన్ని అవయవదానానికి ప్రేరేపించేలా మారింది.

శ్రీ అశ్లేష్ జీవితం కేవలం ఓ విషాదగాథ కాదు. ఇది ఆశ, ధైర్యం, అవిస్మరణీయమైన పరోపకార భావనకు నిదర్శనం. ఆయన జీవితం, చివరి క్షణం వరకు సేవా దృక్పథంతో ముగిసిన గొప్ప ఉదాహరణ. ఈ ప్రపంచంలో నిజమైన హీరోలు తమ కోసం మాత్రమే కాకుండా, మరణానంతరం కూడా ఇతరులకు జీవం బహుమతిగా ఇచ్చేవారే అలంటి కోవకు శ్రీ ఆశ్లేష చేరుతారనే విషయంలో ఎలాంటి సందేహం లేదు.శ్రీ అశ్లేష్ పేరు కేవలం ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితుల గుండెల్లోనే కాదు, ఆయన అవయవాలతో కొత్త జీవితం పొందిన వారి హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది. గురు నానక్ విద్య సంస్థల యాజమాన్యం మరియు విద్యార్థులు సిబ్బంది శ్రీ ఆసిలేష్ మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేస్తూ



అతని తల్లితండ్రులు అవయవ దానానికి తీసుకున్న నిర్ణయం మనుషులలో ఇంకా మానవత్వం పరిపూర్ణంగ ఉందనడానికి నిదర్శనం అని తెలియ చేస్తూ శాశ్వతంగా చిరస్మరణీయుడు %-% శ్రీ అసిలేష్ అని ఎల్లప్పుడూ తమ గుండెల్లో చిరస్మరణీయ విద్యార్థిగా ఉంటాడని తెలియచేసారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు

చండూరు మార్చి 24 (సూర్య టుడే):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు మార్చి 21 వ తేదీ నుండి ఏప్రిల్ 4 వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. కె.జి.వి.వి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులను ఆశీర్వదించి పరీక్ష కేంద్రానికి పంపించినారు. ఈ సందర్భంగా గట్టుప్పల్ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంగా ఉన్నందున కె జి వి వి పాఠశాల విద్యార్థులు క్యూ పద్ధతిలో పరీక్ష కేంద్రం లోనికి




వెళ్ళినారు. పరీక్షల అనంతరం పరీక్షల కేంద్ర పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం రోజు నుండి మొదలుకొని ప్రతి ఎగ్జామ్ ప్రశాంతంగా ముగిసిందని వివరించారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
మంగళవారం 25 మార్చి 2025

# వడగళ్ల రైతులను ఆదుకోవాలి

## నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి- మక్క కంకులు, మామిడి పిందెలతో బిజెపి ఆందోళన

హైదరాబాద్,మార్చి24(ఆర్ఎన్ఎ): అసెంబ్లీకి బిజెపి సభ్యులు మక్క, జొన్న కంకులతో ర్యాలీగా వచ్చారు. రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాలవర్షాలతో నష్టపోయని రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు భారీగా పంట నష్టం వాటిల్లిందని, రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వడగండ్ల ,ఈదురు గాలుల కారణంగా వరి, మామిడి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాల, వడగండ్ల కారణంగా కరీంనగర్, నిజామాబాద్ నష్టం వాట్టిందని ఆరోపించారు. అయితే వరి, మక్క కంకులతో రావడాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బిజెపి సభ్యులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ముఖ్యంగా వరి, మక్కజొన్న పంటలు నేలకొరిగాయి. పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. ఇటీవల కురిసిన వడగండ్ల వానతో పంటలు దెబ్బ తిన్నాయి. వారం, పది రోజుల్లో కోతకొచ్చే పైర్లు నేలవాలాయి. మక్కజొన్నతో పాటు మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. సాగునీటి కష్టాలను అధిగమించి పంటలను కాపాడుకున్న రైతులను అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బ కొట్టాయి. చేతికొచ్చిన పంట ఎటూ కాకుండా పోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు... వడగండ్లు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరిత్యం రైతన్నలకు గుండెకోతను మిగిల్చింది. గత రెండు రోజులుగా ఈదురుగా లులు, అకాల వర్షాలు, వడగళ్ల వానలకు అనేక జిల్లాల్లో విపరీతంగా పంట నష్టం వాటిల్లింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈదురుగాలులకు విద్యుత్ లైన్లు నేతలకొరిగాయి. మరికొద్ది రోజుల్లో కోతలకు వచ్చే వరిపంట దెబ్బతింది. మామిడి పిందెలు,కాయలు నేలరాలాయి. మొక్కజొన్న, కర్బూజ పంటలకు



నష్టం వాటిల్లినట్లు- తెలిపారు

. జిల్లాల్లో పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న రైతులకు అకాల వర్షాలకు కనీటిపర్యంతం అవుతున్నారు. జరిగిన పంటనష్టాన్ని అంచనా వేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ యంత్రంగం రంగంలోకి దిగింది. ప్రధానంగా మామిడి, వరి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లుగా గుర్తించారు.

# ఆధార్ అడ్రస్ మారితే అన్నింట్లోనూ మార్పు


## డిజిలాకర్‌లో మార్పులపై కేంద్రం ఆలోచన




న్యూఢిల్లీ,మార్చి24 ఆధార్‌లో చిరునామాను మారిస్తే అన్ని పత్రాల్లోనూ ఆటోమేటిక్‌గా మారిపో యే వెసులుబాటును కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. ఇందుకు అనుగుణంగా డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ఇది అందుబాటులోకి వస్తే ఒక్క ఆధార్‌లో మార్చుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. మారిన చిరునామాను ఆధార్‌లో అప్‌డేట్ చేస్తే సరిపోతుంది. దీంతో పాన్‌కార్డు, ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు వంటి అన్ని పత్రాల్లోనూ చిరునామా దానంతట అదే మారేలా డిజిలాకర్‌ను సులభతరం చేసేందుకు యుఐడిఎఐ యత్నిస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల సహకారంతో దీన్ని సాకారం చేయనుంది. ఆధార్ కార్డులో చిరునామా మారితే డిజిలాకర్‌లో స్టోర్ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌లోనూ చిరునామా మారేలా ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతో చర్చలు ఆరంభించింది. ఆదాయ పన్ను శాఖ సహకారంతో పాన్ కార్డులోనూ ఇలాంటి మార్పులకు వీలు కల్పించటంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆధార్‌కార్డులో చిరునామా మారితే మిగతా పత్రాల్లో వివరాలను విడివిడిగా అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు- డ్రైవింగ్ లైసెన్స్‌లో చిరునామాను మార్చుకోవాలంటే కేంద్రీకృత పోర్టల్‌లో విడిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపి, రవాణా శాఖ కార్యాలయ అధికారులకు సమర్పించాల్సి వుంటుంది. అయితే ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఇటువంటి ఇబ్బందులు వుండవని యుఐడిఎఐ వెల్లడిస్తోంది. దీంతో అన్ని పత్రాల్లోనూ మార్చేందుకు వేర్వేరు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

# తిరుమలలో నేడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టిటిడి



తిరుమల,మార్చి24 తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. పర్వదినాలు, ఉత్సవలకు ముందు వచ్చే మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోది. ఈ క్రమంలో ఉగాదికి ముందు మంగళవారం నాడు ఆలయశుద్ధ ఇచేపడతారు. సుగంధ ద్రవ్యాలతో స్వామి ఆలయాన్ని శుభ్రం చేస్తారు. స్వామివారి ఆలయంలో ఈ నెల 30న ఉగాది ఆస్థానాన్ని నిర్వహిస్తారు. దీనిని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించబోతున్నారు. మంగళవారంఉదయం 6 నుంచి11 గంటల వరకు ఆనంద నిలయం, బంగారు వాకిలి, ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి, సుగంధ ద్రవ్యాలు తదితరాలను నీటితో శుద్ధి చేస్తారు. శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఇందులో ఆలయ అధికారులు, పూజారులు పాల్గొంటారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 25న మంగళవారం వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది. 24న ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తెలియచేసింది. ఆలయశుద్ధి తరవాతనే భక్తుకు దర్శనం కల్పిస్తారు. ఈ మేరకు టిటిడి వెల్లడించింది.

# డ్రెయిన్ల ఆధునీకరణ పనులు చేపట్టాలి

## ఎండాకాలంలోనే పూర్తి చేయాలన్న రైతులు

ఏలూరు,మార్చి24 డ్రెయిన్ల ఆధునీకరణలో ఏ ప్రభుత్వం కూడా గట్టి చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వీటిలో తూడు పెరగడం వల్ల నీటి సరఫరా ఆగిపోతోందని అన్నారు.

ఆచంట నియోజకవర్గంలోని ఆచంట, పోడూరు, పెనుగొండ మండలాల పరిధిలో నక్కల డ్రెయిన్ విస్తరించి ఉండడంతో వర్షాకాలం వచ్చిందంటే రైతులకు కంటిమీద కునుకు ఉండడం లేదు. డ్రెయిన్ ఆధునికీకరించిన అనతికాలంలోనే ఆక్రమణలు, పూడుకతో పరిస్థితి మరలా మొదటికి వచ్చింది. ఈ నేపథ్యంలో కొద్దిపాటి వర్షం వచ్చిందంటే సమీపంలోని పంట పొలాలు ముంపుబారిన పడడం ఆనవాయితీగా మారింది. ఈ ఒక్క డ్రెయిన్ పరిధిలో మూడు మండలాల్లో సుమారు 25 వేల ఎకరాల పంట భూములు ముంపుబారిన పడే ప్రమాదం ఉంది. కొఠాలపర్రు, తాడేరు, వల్లూరు డ్రెయిన్ పరిధిలో మరో 10 వేల ఎకరాలకు ప్రమాదం పొంచి ఉంది.

అనేక గ్రామాల్లో డ్రెయిన్‌లో పలుచోట్ల గుర్రపుడెక్క విపరీతంగా పెరిగిపోయింది. పెనుమంచిలి, ఆచంట, వల్లూరు వంతెన వద్ద ఇదే రీతిలో ఎగువ నుంచి వచ్చిన చెత్తా చెదారం భారీగా రాడడంతో నీరు కిందకు వెళ్లే మార్గం లేక పంట పొలాలను ముంచెత్తుతోంది. ప్రస్తుతం ఇదే పరిస్థితి తలెత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వచ్చే రెండు నెలల్లో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉండడంతో రైతుల్లో ఆందోళన మరింత పెరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయిన్‌లో గుర్రపుడెక్క తొలగించాలని మండల రైతులు కోరుతున్నారు. నీరు లేకుండా నారుమడులు ఏ విధంగా వేయాలంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆచంట, వేమవరం, వల్లూరు, పెనుమంచిలి పరిసరాల శివారు భూములకు పంట కాలువ గుర్రపుడెక్కతో పూడుకుపోవడంతో నీరు ఆలస్యంగా అందింది.

# క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం...

- క్షయ వ్యాధి నివారణ పై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నాం..
- చికిత్స, పౌష్టికాహారం అందించి రోగులను ఆరోగ్యవంతులుగా చేస్తున్నాం.
- జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా. జె.ఉషారాణి




విజయవాడ,మార్చి24(ఆర్ఎన్ఎ):క్షయ వ్యాధి రోగులను గుర్తించి చికిత్సతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి వ్యాధిని నివారించడం ద్వారా క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.జె.ఉషారాణి తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.జె. ఉషారాణి, డియం అండ్ హెచ్‌వో డా.యం. సుహాసిని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎ.వెంకటేశ్వరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. జె. ఉషారాణి మట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 10 చికిత్స కేంద్రాల ద్వారా 70 వేల 947 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గత ఏడాది 6,404 క్షయవ్యాధిగ్రస్తులకు, ఈఏడాది ఇప్పటివరకు 1,324 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. నిక్షయ్ పోషన్ యోజన పథకం ద్వారా వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల రూ.500లతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. రోగులకు అందించే 500 రూపాయలను మొత్తాన్ని ఈ నెల నుండి ప్రభుత్వం 1000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. క్షయ వ్యాధి సోకిన వారితో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో 48 నిక్షయ్ మిత్రలను ఏర్పాటు చేసి 2,411 మంది రోగులకు ప్రతి నెల పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గత ఏడాది జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులు లేని గ్రామాలుగా నందిగామ మండలం తొర్రగుడిపాడు, వత్సవాయి మండలం ఇందుగపల్లి, జి కొండూరు మండలం చిన నందిగామ, చంద్రలపాడు మండలం ఏటూరు గ్రామాలను గుర్తించడం జరిగిందని ఈ ఏడాది ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు, నందిగామ మండలం పల్లగిరి గ్రామ పంచాయతీలు ఎంపిక అయ్యయాని ఆయా గ్రామాలకు జిల్లా కలెక్టర్ ద్వారా టిబి ముక్తి పంచాయతీ ప్రసంశా పత్రాలను అందజేస్తున్నట్లు డా. ఉషారాణి తెలిపారు.

జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. యం. సుహాసిని మట్లాడుతూ వైద్య అధికారులు, సిబ్బంది జిల్లాలో ప్రతి గ్రామంలో పర్యటించి క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందించేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలలో నిర్వహించే వైద్య పరీక్షలలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తే సంబంధిత రోగుల సమాచారాన్ని తప్పనిసరిగా జిల్లా క్షయ నివారణ అధికారిని దృష్టికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. క్షయ సమూలంగా నివారించేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. క్షయ వ్యాధి రోగులకు సరైన పౌష్టికాహారం లభించక వ్యాధి నుండి ఉపసమనం పొందలేకపోతున్నారన్నారు.

# ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

## - అడుగంటుతున్న భూగర్భ జలాలు- వడగళ్ల వానలతో స్వల్ప ఊరట





ఆదిలాబాద్,మార్చి23 ఎండల తీవ్రత పెరుగుతుండటంతో... ఉత్తర తెలంగాణ ప్రాంత వాసులు ఎండలకు భయపడుతున్నారు. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఇటీవల పలు ప్రాంతాల్లో వడగళ్ల వానలతో కొంత ఉపశమనం దక్కింది. వడగమరోవైపు ఎండలు మండుతుండడంతో భూగర్భ జలాలు ఆవిరవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గతేడాది సమృద్ధిగా వర్షాలు కురవడం, కాళేశ్వరం జలాలతో మిడ్ మానేరు ప్రాజెక్ట్, అనంతగిరి ప్రాజెక్ట్‌లోకి నీటిని ఎత్తిపోయడం వంటివాటితో జలకళను సంతరించుకున్నాయి. వీటితోపాటు చెరువుల్లోకి నీరు చేరింది. ఎటుచూసినా నీటి సవ్వడితో రైతులు సంబరపడ్డారు. ఈసారి ఏప్రిల్, మేలో తీవ్రం కావాల్సిన ఎండల ప్రతాపం మార్చి ప్రారంభంలోనే మొదలు కావడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. మరోవైపు కరీంనగర్ జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్, అన్నపూర్ణ ప్రాజెక్ట్‌లో కూడా నీటి మట్టం తగ్గింది. చెరువులు, కుంటల్లోనూ నీటి మట్టాలు తగ్గడంతో పాటు జిల్లాలో కొన్ని చోట్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో కొన్ని చోట్ల రైతులు పంటలు రక్షించుకోవడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తున్నారు.. ఎండల తీవ్రత పెరగకముందే భూగర్భ జలాలు తగ్గుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తూ పొలాలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మొక్కజొన్న, వరి ఇతర పంటలకు నీరు అందక, ఎండ తీవ్రతకు పంటలు వాడిపోతున్నాయి. ఎండలు ముదిరితే పంటల పరిస్థితి ఎలా ఉంటుందోననే రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు నీటి అవసరం పెరుగుతున్న క్రమంలో భూగర్భ జలాలు తగ్గడం అందోళన కలిగిస్తోంది.

# ఎస్సారెస్పీ స్థిరీకరణతో పంటలకు భరోసా

నిజామాబాద్,మార్చి24 శ్రీరాంసాగర్ స్థిరీకరణతో రైతులకు మేలు జరుగనుందని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తెలిపారు. దీంతో ఆయకట్టు పెరగడంతో పాటు అనుకున్న పంటలు వేసుకునే వెసలుబాటు రానుందన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు.గత ప్రభుత్వాలు ప్రాజెక్టులు నిర్మించక పోవడంతోనే రైతులు ఆత్మహత్య లు చేసుకున్నారని, ఆ పాపం వారిదేనన్నారు. ఆనాడు అక్రమంగా పులిచింతల, పోతిరెడ్డిపాడు లాంటి ప్రాజెక్టులను కట్టి ఆంధ్రాకు అక్రమంగా నీళ్లు తరలిస్తుంటే మీ పౌరుషం ఏమైందని నిలదీశారు. తెలంగాణ ప్రాజెక్టులను పండబెట్టి ఆంధ్ర ప్రాజెక్టులను కడుతున్నప్పుడు ఎక్కడ పోయింది ఈ ఆవేశం అని ప్రశ్నించారు. తెలంగాణలో పెట్టాల్సిన విద్యుత్ ప్రాజెక్టులను విజయవాడ, కడపల్లో పెడుతున్నప్పుడు
ఎందుకు మూగబోయింది నిలదీశారు. పాలకులను ఆనాడే నిలదీసి ఉంటే ఇప్పటికే మన ప్రాజెక్టులు పూర్తయ్యేవన్నారు. అరవై ఏండ్లలో సాధించని ఎన్నో విజయాలు నాటి సిఎం కెసిఆర్ సాధించారన్నారు. చిల్లర రాజకీయ విమర్శలు ప్రజలు కోరుకోవడం లేదని, కాంగ్రెస్ పాలకులు హుందాగా వ్యవహరించాలని అన్నారు. కాంగ్రెస్ పాలనపట్ల ప్రజల్లో భ్రమలు తొలిగాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఇప్పుడు మాజీ సిఎం కేసీఆర్ పాలన గుర్తొస్తున్నదని అన్నారు. పదేళ్లపాటు బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధికి కెసిఆర్ పాటుపడ్డారని, 16 నెలలుగా ప్రతిపక్ష పాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు చేస్తున్నా మార్పు కనిపించడం లేదన్నారు. భాజపా, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని మోదీ, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేశాయని వేముల ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎవరిని అడిగినా కేసీఆర్ సీఎంగా ఉంటే బాగుండేదని అంటున్నారని చెప్పారు. వచ్చే నెలలో వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ సభ విజయవంత్ కోసం బిఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం 25 మార్చి 2025

## సంపాదకీయం

# ధరలపై నియంత్రణ ఏదీ !

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. చౌకబియ్యం మాత్రం 45 ఏళ్ల తరవాత కూడా రూపాయికే లభిస్తున్నాయి. అందుకే తెల్ల రేషన్ కార్డుల కోసం జనం ఎగబడుతున్నారు. తమకు కార్డు రాలేదంటే తమకు రాలేదని దరఖాస్తులు చేస్తున్నారు. దీనికితోడు సన్నబియ్యం ఉగాది నుంచి సరఫరా చేస్తామని ప్రకటించారు. ఇంకేముందు అమ్ముకునే వారికి మరింత ఆదాయం దక్కగలదు. ఇప్పటికే రేషన్ బియ్యం మాఫియా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నా ...ఎక్కడా దాడులు జరడం లేదు. ఇకపోతే నిత్యావసర ధరల్లో క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 50 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదన్న జ్ఞానాన్ని పొందడం లేదు. వారిచ్చే డబ్బులకు లొంగడంతో పాలన కూడా తమ ఇష్టానుసారంగా చేసుకుంటున్నారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించడం లేదు. చట్టసభల్లో అవి చర్చకు రావడం లేదు. అన్ని పార్టీలు వ్యూహాత్మకంగా తమ ఎజెండా అంశాలపైనే చర్చిస్తున్నాయి. పార్లమెంట్ కావచ్చు, రాష్ట్రాల అసెంబ్లీలు కావచ్చు జరుగుతున్న తంతు ఇదే. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు తమ దగ్గరికి వ్చేనేతలను అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. అచ్ఛేదిన్ మాటలకే పరిమతం అయ్యింది. ధరలు తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగుతున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యవయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి.

సోమవారం 24-3-2025 ఎడిటర్

# ఎలక్ట్రిక్ వాహనాలకు భారీగా ప్రోత్సాహకాలు

### విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటుపై దృష్టి




న్యూఢిల్లీ,మార్చి24ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నపెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడింది. ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్టిక్ర్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలను గణనీయంగా తగ్గిస్తున్నాయి. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగగనుంది. కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి. ఇక రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేస్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్టిక్ర్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోమీటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హేవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు
ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్టిక్ర్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో 138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు. అలాగే ధరల భయం కూడా ఉండదు.

# కత్తులు నూరుతున్న పార్టీలు

### పరస్పర విమర్శలతో వేడెక్కిన తెలంగాణ

హైదరాబాద్,మార్చి24 తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దూకుడుగా తమ రాజకీయాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారు పరస్పర విమర్శలతో వ్యూహ రచనలకు పూనుకుంటున్నారు. ప్రత్యర్థులకు ఆలోచనలకు అందకుండా వ్యూహాలు రచించేస్తున్నారు. బిఆర్ఎస్ లక్ష్యంగా బిజెపి, కాంగ్రెస్ విమర్శలకు దిగుతున్నారు. గతంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనా పాపాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి పాలనాతీరుపై ప్రజల్లో చర్చ చేస్తున్నారు. ఆయన పట్ల ప్రజల్లో ఆరాధనా భావం పోయిందని, అసలు రంగు బయటపడుతోందని బిఆర్ఎస్, బిజెపలు విమర్శకు పదను పెడుతున్నాయి. ఆరు గ్యారెంటీలు మాయమయ్యాయని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఎదురుదాడి చేస్తున్నాయి. ఏదైనా చేయగలడన్న నమ్మకం ఇప్పుడు కెసిఆర్‌పై బలపడిందని బిఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు పాలనా వైఫల్యాలను కూడా ఎండగడుతున్నది. మరోవైపు రానున్న రోజుల్లో కెసిఆర్ వ్యూహం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఆ పార్టీకి గడ్డుపరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ లక్ష్యంగా కెటిఆర్ విమర్శలకు దిగుతున్నారు. డీలిమిటేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. స్థానిక ఎన్నికల్లో గెలవడం ఈ మూడు పార్టీలకు అవసరం. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బీజేపీ నేతలు సైతం తమ సర్వే ఫలితాల్లో పార్టీ ఏ చోట బలహీనంగా ఉంది.. ప్రజలు దృష్టిని ఆకర్షించేందుకు వేయాల్సిన ఎత్తుగడలేంటని కసరత్తు మొదలెట్టారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యమ్నాయంగా నిలిచింది. సిఎంగా బాధ్యతలు చేపట్టాక అందరినీ




కలుపుకోని వెళ్తున్న రేవంత్ రెడ్డికి అంతర్గత సమస్యలు చికాకు పెడుతున్నాయి.
కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం సడలుతోంది. అందుకు స్థానిక ఎన్నికల కోసం బిసి రిజర్వేషన్లు, కులగణన, వంటి అంశాలను అన్ని పార్టీలు బలంగా చటుతున్నాయి. ఎన్నికల నాటికి సిద్ధమయ్యేందుకు అన్ని పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి.

# వడగళ్లతో ఉత్తర తెలంగాణ అతలాకుతలం

### పలు జిల్లాల్లో దెబ్బతిన్న మక్కమామిడి పంటలు- ఆందోళనలో పంటనష్టపోయిన రైతులు




నిజామాబాద్,మార్చి24: వడగళ్లతో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో భారీగా నష్టం జరిగినట్లు తెలుస్తోంది. పలుచోట్ల వరి, మక్క పంటలు దెబ్బతినగా చేతికొచ్చిన మామిడి పంటలు దెబ్బ తిన్నాయి. అధికారుల ప్రాథమిక అంచనాల మేరకు 13 జిల్లాల్లో 11వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లుగా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు నిర్ధారణకు వచ్చారు. మరో రెండు మూడు రోజుల పాటు పంట నష్టం సర్వే పనులు కొనసాగించనున్నారు. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టంపై గ్రామాల వారీగా సమగ్రంగా సర్వే చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఇప్పటికే ఆదేశించారు.రైతుకు నష్టం జరిగిన నివేదికలో సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఈ జిల్లాలో 519 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని మండలాల్లో పంట నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. నిజామాబాద్ జిల్లాలో బోధన్, రూరల్ నియోజకవర్గాల్లో వడగండ్లు, ఈదురుగాలులతో పంటలకు నష్టం జరిగింది. బలమైన గాలులకు ధాన్యం గింజలు నేలరాలాయి. నిన్నమొన్నటి వరకూ సాగునీటి కష్టాలను తట్టుకుని పంటలను కాపాడుకున్న రైతుల ఆశలపై ఆకాల వర్షం దెబ్బతీసింది. అకాల వర్షం ఊహించని రీతిలో దెబ్బ కొట్టింది. బోధన్, కోటగిరి, పోతంగల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ,
ధర్పల్లి, ఇందల్వా యి మండలాల్లో పంట నష్టం సంభవించింది. కామారెడ్డి జిల్లాలో 25 ఎకరాల్లో మక్క దెబ్బతిన్నట్లు గుర్తించారు. గాంధారి మండలం రాంలక్ష్మన్పల్లి, మాత్సంగెం, భిక్కనూరు మండలం అంతంపల్లి, రామేశ్వరపల్లి శివారు, సదాశివనగర్ మండలం, అడ్లూర్ ఎల్లారెడ్డి శివార్లలో మక్క పంట నెలకొరిగింది. దోమకొండ, భిక్కనూరు, కామారెడ్డి, సదాశివనగర్, గాంధారి మండలాల్లో కొద్ది పాటి వర్షం పడగా, రాజంపేటలో వడగండ్లు పడ్డాయి. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 350 ఎకరాల్లో పంటనష్టంతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో 598 ఎకరాల్లో జరిగిన నష్టం వల్ల 279 మంది రైతులకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని దాదాపు 336 ఎకరాల్లో జరిగిన పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లాలో ఎక్కువ నష్టం వాటిల్లినట్లు- అధికారులు తెలిపారు.
జిల్లాలో దాదాపు 135 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, 78 ఎకరాల్లో జొన్న, 28.2 ఎకరాల్లో మామిడి, 18 ఎకరాల మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో జరిగిన పంటనష్టం వివరాలపై అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
మంగళవారం 25 మార్చి 2025




# భారీ లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు



ఇవాళ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. గత వారం వరుసగా ఐదు రోజుల పాటు భారీ స్థాయిలో పెరిగిన భారత స్టాక్ మార్కెట్లు ఈ వారం ప్రారంభం రోజున సైతం అదే తీరుఇవాళ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. గత వారం వరుసగా ఐదు రోజుల పాటు భారీ స్థాయిలో పెరిగిన భారత స్టాక్ మార్కెట్లు ఈ వారం ప్రారంభం రోజున సైతం అదే తీరు కొనసాగించాయి. మార్కెట్లకు విదేశీ జోష్, ఫెడ్,ఎఫ్ఐఐల పెట్టుబడుల బూస్టింగ్ భారీగా ప్రభావం చూపింది. ఈ ఉదయం మార్కెట్ ప్రారంభమైన కొన్ని నిమిషాలు ఒడిదుడుకులు ఎదుర్కొని ఆ తర్వాత నుంచి ఏకబిగిన మార్కెట్లు భారీగా పెరిగాయి.తొలుత మార్కెట్ సెంటిమెంట్ బాగుండడంతో అన్ని ఇండెక్స్ లు ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,079 పాయింట్లు పుంజుకొని 77,984 వద్ద నిలిచింది. ఒక దశలో సెన్సెక్స్ 80వేల మార్క్ ని టచ్ చేయడం ఇవాల్టి ట్రేడింగ్ లో ఒక విశేషం. ఇక, నిఫ్టీ 308 పాయింట్లు ఎగబాకి 23,658 దగ్గర నిలిచింది.

# దేశంలో BSNL 5G అమలుపై..కేంద్ర మంత్రి కీలక ప్రకటన

మీరు ప్రైవేటు టెలికాం సంస్థల ఖరీదైన రీఛార్జ్ ప్లాన్లతో విసిగిపోయారా. అయితే మీకు గుడ్ న్యూస్. ఎందుకంటే మరికొన్ని రోజుల్లో దేశంలో %దీూచీూ% 5జీ సేవలు మొదలు కానున్నాయి. ఈ విషయాన్ని తాజాగా కేంద్ర మంత్రి ప్రకటించారు.దేశంలో ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం సంస్థ భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ 5జీ గురించి అనేక మందికి సందేహాలు ఉన్నాయి. ప్రత్యేకంగా %దీూచీూ 5+% సేవలు ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎప్పుడు అమల్లోకి వస్తాయనే ప్రశ్నలు ఉన్నాయి. ఇలాంటి అనేక విషయాలపై తాజాగా కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా క్లారిటీ ఇచ్చారు.

**అధిక సామర్థ్యంతో..**

కేంద్ర మంత్రి చెప్పిన ప్రకారం 4G సేవల విస్తరణ ప్రక్రియ 2025 జూన్ నాటికి పూర్తవుతుంది. ఆ తర్వాత 5G సేవల విస్తరణ వచ్చే జూన్ నుంచి మొదలవుతుందని వెల్లడించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ తన అధికారిక (మునుపటి ట్విట్టర్) హ్యాండిల్ ద్వారా ఈ కీలక సమాచారాన్ని పంచుకుంది. గతంలో, కేంద్ర ప్రభుత్వం BSNLకి రూ. 80,000 కోట్ల నిధులను కేటాయించింది. ఈ నిధులు నెట్‌వర్క్‌ను అధిక సామర్థ్యంతో అభివృద్ధి చేయడానికి,సేవలను మరింత మెరుగుపరచడానికి ఉపయోగించనున్నారు.

**లక్ష కొత్త టవర్లు..**

ప్రస్తుతం %దీూచీూ 5G సేవలను ప్రారంభించడానికి ముందు, సంస్థ తన 4G నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తుంది. దేశంలో 4Gనెట్‌వర్క్‌ను మరింత విస్తరించే పనిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం, దేశవ్యాప్తంగా 75,000 కంటే ఎక్కువ 4Gటవర్లను ప్రారంభించగా, మరో 100,000 కొత్త 4Gటవర్లను వచ్చే జూన్ నాటికి పూర్తి చేయనున్నట్లు చెప్పారు.

**5G కి అప్‌గ్రేడ్ అవడం..**

ఈ క్రమంలో 4Gసేవల విస్తరణను పూర్తిచేసిన తరువాత, BSNL తన నెట్‌వర్క్‌ను 5Gకి అప్‌గ్రేడ్ అవడం ప్రారంభిస్తుంది. ఈ క్రమంలో జూన్ 2025లో 5Gసేవలు మొదలు కావచ్చని కేంద్ర మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది BSNL వినియోగదారులకు నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. అంతేకాదు 5జీ నెట్‌వర్క్ మొదలైన తర్వాత ప్రైవేట్ టెలికాం సంస్థల నుంచి అనేక మంది యూజర్లు BSNL వైపు మారే అవకాశం ఉంది.

**మౌలిక సదుపాయాలు**

ప్రస్తుతం 3G సేవలను దశలవారీగా తొలగించి 4G సేవల కోసం కొత్త స్పెక్ట్రమ్‌ను అమలు చేస్తోంది. టెలికాం రంగంలో పెద్ద




కంపెనీల మధ్య పోటీని చూస్తే, Gకూడా ప్రస్తుతం 4G, 5G సేవలకు కావలసిన స్పెక్ట్రమ్‌ను వేగంగా ఖాళీ చేయడం ద్వారా మార్పులు చేసుకుంటోంది. తద్వారా, జూన్ 2025లో 4G నుంచి 5G సేవలకు మారే విధానం మరింత సులభం అవుతుంది. 2024 జూలైలో ప్రైవేటు టెలికాం సంస్థలు రీఛార్జ్ ధరలను పెంచిన తర్వాత..లక్షలాది మంది వినియోగదారులు కి పోర్ట్ అయ్యారు. ఆ తర్వాత ప్రభుత్వ టెలికాం సంస్థలు తరచుగా చౌక ధర ప్లాన్లను ప్రవేశపెడుతున్నాయి.

### ఖలీల్?పై టాంపరింగ్

# ఆరోపణలు?

**సోషల్ మీడియాలో వీడియో హల్చల్**



2025 ఐపీఎల్?లో బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు కలకలం సృష్టిస్తున్నాయి. చెపాక్ వేదికగా ఆదివారం ముంబయితో జరిగిన మ్యాచ్?లో చెన్నై బౌలర్ ఖలీల్ అహ్మద్ బాల్ ట్యాంపరింగ్?కు పాల్పడ్డాడంటూ క్రికెట్ ఫ్యాన్స్ ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో ఖలీల్ అహ్మద్ తన జేబులో నుంచి ఏదో తీసి చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు ఇచ్చినట్లు కనిపిస్తోంది. దీంతో రుతురాజ్- ఖలీల్ బాల్ ట్యాంపరింగ్?కు పాల్పడ్డారని క్రికెట్ ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. ఈ బాల్ ట్యాంపరింగ్ అంశం సోషల్ మీడియాను కుదిపేస్తోంది. చెన్నై సూపర్ కింగ్స్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిందని, అందుకే ఆ జట్టును బ్యాన్ చేయాలంటూ కొందరు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఫిక్సర్లను ఐపీఎల్ నుంచి శాశ్వతంగా నిషేధించాలని పోస్టులు పెడుతున్నారు. ఈ వీడియో పెద్ద చర్చకు దారి తీసింది. అసలు వాళ్లిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఏంటా? అని చర్చించుకుంటున్నారు.అయితే ఖలీల్ తన జేబులోంచి చిన్న అట్ట ముక్కలాంటిది రుతురాజ్?కు ఇచ్చి ఉంటాడని ఆరోపిస్తున్నారు. అలా అట్టముక్కతో బంతిపై రుద్దితే స్వింగ్ చేసే బౌలర్లకు ఆ బంతి బాగా సహకరిస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా ఈ వీడియో మాత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్?గా మారింది. దీంతో ఈ బాల్ ట్యాంపరింగ్ అంశంపై బీసీసీఐ దర్యాప్తు చేయాలని కోరుతున్నారు.

# ఇషాన్ కిషన్‌కు గాయం

## రాబోయే మ్యాచ్‌లలో ఆడతాడా?

ఆదివారం జరిగిన మొదటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి విజయాన్ని అందుకుంది. రాజస్థాన్ రాయల్స్ బౌలర్ల తుక్కు రేగొట్టింది. అయితే ఈ మ్యాచ్‌కు సంబందించిన ఓ వీడియో మాత్రం ఎస్ఆర్‌హెచ్ ఫ్యాన్స్‌ను కంగారు పెట్టిస్తోంది. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసి కదంతొక్కిన ఇషాన్ కిషన్ గాయపడి కిందపడి గిలగిల కొట్టుకుంటున్న వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ గాయంతో ఏమైనా చేస్తుందా అని టెన్షన్ పడుతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయంలో ఇషాన్ కిషన్‌దే కీలక పాత్ర. ఇషాన్ కిషన్ 47 బంతుల్లో నాటౌట్‌గా 106 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 6 సిక్సర్లు బాదాడు. అయితే ఇదే మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ ఇషాన్ కిషన్ బౌండరీ వద్ద గాయపడ్డారు. రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్‌లోని 18వ ఓవర్‌లో జరిగిందీ ఘటన. ఇషాన్ కిషన్ బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న టైంలో గాయపడ్డారు. బంతిని ఆపేందుకు యత్నించాడు. బంతి మాత్రం బౌండరీ దాటేసింది. కానీ ఇషాన్ కిషన్ నొప్పితో బాధపడుతున్నట్లు కనిపించాడు. గాయపడిన తర్వాత, మళ్ళీ ఫీల్డింగ్ కోసం మైదానంలోకి తిరిగి రాలేదు. బౌండరీ ఆపేందుకు ట్రై చేసి గాయపడిన ఇషాన్ కిషన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బౌండరి ఆపలేకపోయినా మోకాలికి గాయమైన సంగతి అందులో స్పష్టంగా కనిపిస్తోంది. బాధతో కుంటుతూ నడిచే వీడియోను షేర్ చేస్తూ ఏమైందని ఫ్యాన్స్ ఆరా తీస్తున్నారు. ఇషాన్ కిషన్ గాయం తీవ్రం కాకూడదని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు యాజమాన్యం, అభిమానులు ఆశిస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ రాజస్థాన్ రాయల్స్‌ను 44 పరుగుల తేడాతో ఓడించింది. రాజస్థాన్ రాయల్స్ తరపున ధ్రువ్ జురెల్ 35 బంతుల్లో 70 పరుగులు చేశాడు. సంజు సామ్సన్ 37 బంతుల్లో 66 పరుగులు చేశాడు. హెట్‌మైర్ 23 బంతుల్లో 42 పరుగులు చేశాడు.



# మ్యాచ్? మధ్యలో తమిమ్ ఇక్బాల్?కు గుండెపోటు

**హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు**

బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఢాకా ప్రీమియర్ డివిజన్ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో అతడు రెండుసార్లు గుండెపోటుకు గురయ్యాడు. దీంతో తమిమ్?ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తమీమ్ పరిస్థితి సీరియస్?గానే ఉందట. అతడికి వెంటిలేటర్‌పై ట్రీట్?మెంట్? అందిస్తున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చీఫ్ ఫిజీషియన్ దేబాశీష్ చౌధురి వెల్లడించారు. ఢాకా ప్రీమియర్ లీగ్‌లో భాగంగా సోమవారం మహమ్మదన్ స్పోర్టింగ్ క్లబ్- షినెపుకర్ క్రికెట్ క్లబ్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. ఈ లీగ్?లో తమిమ్ మహమ్మగన్ క్లబ్?కు కెప్టెన్?గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో తమీమ్ టాస్ కోసం మైదానంలోకి వచ్చాడు. మరికాసేపట్లో మ్యాచ్ ప్రారంభం అవుతుందనగా, అతడికి సడెన్?గా ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి



పరీక్షించగా స్వల్ప గుండెపోటుగా గుర్తించారు. గుండెపోటు అని తేలడం వల్ల తమిమ్?ను ఢాకా తరలించేందుకు హెలికాప్టర్ ఏర్పాటుచేశారు. కానీ, హెలిప్యాడ్‌కు వెళ్తుండగా మరోసారి హార్ట్ ఎటాక్?కు గురయ్యాడు. దీంతో తిరిగి అదే ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడికి వైద్యులు చికిత్స అందిస్తున్నారని దేబాశీష్ వెల్లడించారు. అటు తమిమ్ ఆరోగ్యంపై అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అతడు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

# ఐపీఎల్ 2025లో కొత్త వివాదం

**క్రికెటర్ పై హర్భజన్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు**

**ప్యానెల్ నుంచి తప్పించాలని డిమాండ్**



ఐపీఎల్ 2025లో కొత్త వివాదం తలెత్తింది. సీఎస్కే - ముంబయి మ్యాచులో కామెంటేటర్ గా వ్యవహరించిన టీమిండియా మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారీ తీశాయి. భజ్జీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడని క్రికెట్ అభిమానులు ఆరోపిస్తూ.. అతడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. అతడిని కామెంటేటరీ ప్యానెల్ నుంచి తప్పించాలని డిమాండ్లు చేస్తున్నారు. గత కొద్ది కాలంగా ఆటకు దూరంగా ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్.. ఐపీఎల్ తాజా సీజన్ లో అడుగుపెట్టాడు. అయితే ఈ రాజస్థాన్ బౌలర్.. సన్‌రైజర్స్ బ్యాటర్ల దెబ్బకు విలవిలలాడాడు. నాలుగు ఓవర్ల ఫుల్ స్పెల్ వేసిన అతడు.. తొలి ఓవర్ లోనే 23 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ తర్వాత 12, 22,23.. ఇలా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. తద్వారా 76 పరుగులతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త గణాంకాలు నమోదు చేశాడు. దీంతో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్ పై విమర్శలు వచ్చాయి.అయితే ఇదే సమయంలో జోఫ్రా అర్చర్ బౌలింగ్ ను ఉద్దేశిస్తూ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కాంట్రవర్సీ కామెంట్స్ చేశాడు. మ్యాచ్ సమయంలో ఆర్చర్‌ను 'కాలీ ట్యాక్సీ'తో పోల్చాడు. లండన్‌లో కాలీ (బ్లాక్ కలర్) ట్యాక్సీల మీటర్లలాగా.. ఆర్చర్ మీటర్ కూడా ఈ రోజు పెరిగిపోతోంది అని కాస్త ఘాటు వ్యాఖ్యలు చేశాడు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం 25 మార్చి 2025

# కుర్రాళ్ల మతిపోగుడుతున్న బాంధవి శ్రీధర్





బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడు దలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్‌ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్యా", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కని పించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# ఆమె కూతురితో నటించటానికి కూడా సందేహించను : సల్మాన్‌ఖాన్



బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సికందర్. ఈ సినిమాకు మురుగదాస్ దర్శకత్వం వహించారు. ఇందులో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో కనిపించనుంది. ఈ మూవీ మార్చి 30న ఈద్ పండుగ కానుకగా థియేటర్లలోకి రానుంది. అయితే, ఈ సినిమాలో రష్మిక, సల్మాన్ మధ్య ఏజ్ గ్యాప్‌పై నెట్టింట తీవ్ర విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఏజ్ గ్యాప్ వివాదంపై సల్మాన్ స్పందించారు. ఈ మేరకు విమర్శకులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'నాకు, హీరోయిన్ రష్మికకు మధ్య దాదాపు 31 ఏళ్ల వయసు తేడా ఉందని కొందరు అంటున్నారు. ఏజ్ గ్యాప్ విషయంలో రష్మికకు ఎలాంటి ప్రాబ్లమ్ లేదు. ఆమె తండ్రికి కూడా సమస్య లేదు. వాళ్లకే లేని సమస్య మీకు ఎందుకు..? రష్మికకు పెళ్లయ్యాక ఆమె కూతురితో కూడా నటిస్తా. వాళ్లకు లేని ప్రాబ్లమ్స్ మీకెందుకు..?' అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం సల్మాన్ రియాక్షన్ నెట్టింట వైరల్ అవుతోంది. బాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో సికందర్ ఒకటి. కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది.

## మిల్కీబ్యూటీ కామెంట్‌పై తమన్నా రియాక్షన్



తమన్నా

తమన్నా తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. ఈ అమ్మడు విజయ్ వర్మతో డేటింగ్ చేస్తోంది. అయితే గతంలో తమన్నా తనను మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్ తో పిలవొద్దు అని చెప్పింది. తనకు మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్ ఇవ్వొద్దు అని తెలిపింది. తాజాగా మరోసారి మిల్కీ బ్యూటీ ట్యాగ్ గురించి ప్రస్తావించింది. తమన్నా భాటియాను "మిల్కీ బ్యూటీ" అని పిలవడం గురించి ఆమె ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఓదెల 2' సినిమా ప్రమోషన్ సందర్భంగా తమన్నాను ఓ రిపోర్టర్ ఇలా అడిగారు: "ఒక మిల్కీ బ్యూటీలో శివశక్తి ని చూడాలని ఎలా అనిపించింది.?" దీనికి తమన్నా స్పందిస్తూ, తనను "మిల్కీ బ్యూటీ" అని పిలవడం తనకు సమస్య కాదని, అయితే తన పాత్రల ద్వారా తన సామర్థ్యాన్ని చూపించడంపైనే ఎక్కువ దృష్టి పెడతానని చెప్పింది. ఆమె మాటల్లో, "నన్ను మిల్కీ బ్యూటీ అని పిలవడం గురించి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ నేను ఈ సినిమాలో శివశక్తి పాత్రను పోషిస్తున్నాను, ఇది ఒక ఆధ్యాత్మిక శక్తితో కూడిన పాత్ర. నా పాత్రల ద్వారా నా నటనా సామర్థ్యాన్ని, వైవిధ్యాన్ని చూపించడమే నా లక్ష్యం." అని తెలిపింది. ఆమె తన లుక్స్‌పై కాకుండా తన పనితనంపై దృష్టి పెట్టాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేసింది తమన్నా.


**లుక్స్‌పై కాకుండా.. పనితనంపై దృష్టిపెట్టండి..**

# మన అవార్డులను లాగేసుకుంటున్నారు



మన దేశంలో ఎంతోమంది ప్రతిభ ఉన్న నటీనటులున్నారనీ, అయితే చాలాసార్లు మనకు రావలసిన అవార్డులను లాగేసుకున్నారని దీపికా పదుకొణె కామెంట్స్ చేశారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేశారు. అందులో ఆస్కార్ గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. "భారతదేశం సినీ చరిత్రలో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. కానీ ఆ సినిమాలకు, ఆ కథలకు, నటీనటుల ప్రతిభకు ఏమాత్రం గుర్తింపు రాలేదు. 'చాలాసార్లు మనకు రావాల్సిన ఆస్కార్‌లను లాగేసుకున్నారు. 'ఆర్ఆర్ఆర్'లోని పాటకు ఆస్కార్ ప్రకటించినప్పుడు నేను ప్రేక్షకుల్లో కూర్చొని ఉన్నాను. ఆ సమయంలో ఎంతో భావోద్వేగానికి గురయ్యాను. నిజానికి ఆ సినిమాతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను ఆ సినిమాలో భాగం కూడా కాదు. కేవలం ఒక భారతీయురాలిగా ఇది మన సినిమా అని ఆ క్షణంలో వ్యక్తిగతంగా ఎంతో ఆనందం కలిగింది. 2023 ఆస్కార్ వేడుకలో 'ఆర్ఆర్ఆర్' చిత్రంలోని నాటునాటుని పాటనుఉ దీపిక ప్రేక్షకులకు పరిచయం చేశారు. 'డు యూ నో నాటు?' తెలియకపోతే ఇప్పుడు తెలుసుకుంటారు. 'ఆర్ఆర్ఆర్' చిత్రం నుంచి 'నాటు నాటు' ఇదే..' అంటూ దీపిక ఈ పాటను పరిచయం చేయడం విశేషం.

# ఆమె అందానికి హద్దులు లేవు



అందాల ముద్దుగుమ్మ బాలీవుడ్ నటి దిశా పటానీ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. లోఫర్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ చిన్నది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు అంతగా అవకాశాలు రాలేదు. కానీ బాలీవుడ్‌లో మాత్రం ఈ బ్యూటీ వరస సినమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. గ్లామర్ పాత్రలతో కుర్రకారును మాయ చేస్తుంది. అయితే తాజాగా ఈ అమ్మడు తన ఇన్ స్టాలో పలు ఫోట లు పోస్టు చేసింది. అందులో ఐపీఎల్ ఓపెనింగ్ అంటూ షేర్ చేసిన ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దిశా తాజాగా ఐపీఎల్ 2025 ఓపెనింగ్ సెరోమణిలో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. క్రిస్టల్స్‌తో తయారు చేయించిన డ్రెస్‌లో తన అందాలను ఆరబోతస్తూ, డ్యాన్స్ పుర్ఫామెన్స్‌తో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతుండటంతో, దిశా పటాని అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com